www.aksharadarbar.com
శుక్రవారం 14, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :113 | పేజీలు : 05 | వెల : 05

వారంలోగా పరిష్కరించాలి

- ధరణి దరఖాస్తులపై నవీన్ మిట్టల్
- జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

02



ఓవైపు ప్రతీకారం కోసం మాటువేసి ఉన్న మావోయిస్టులు, మరోవైపు అణువ ణువూ అడవిని జల్లెడ పడుతున్న పోలీసులు.. వెరసి తెలంగాణ, ఛత్తీస్ గడ్ సరిహద్దుల్లో ఇరువర్గాల వేట తీవ్రరూపం దాల్చుతోంది. పోలీసులు ఆధునాతన టెక్నాల జీతో ముందుకు పోతుంటే, మావోయిస్టులు ధీటుగా బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ఘటనల ద్వారా తెలుస్తుంది. నక్సలైట్ల ఏరివేత పేరుతో అడవుల్లో బలగాల మోహరిస్తుంటే దానికి కౌంటర్ గా పోలీసులే లక్ష్యంగా బూబీట్రాప్స్, మందుపాతరలతో మావోయిస్టులు మాటు వేస్తున్నారు. ఈ పరిణామాలతో తెలంగాణ సరిహద్దు ఏజెన్సీల పల్లెలు వణికిపోతున్నాయి. ఇటీవల వాజేడు మండలం కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు ఏసు అనే స్థానికుడు బలయ్యాడు. తాజాగా మరో ఘటనలో బూబీట్రాప్ పేలి గిరిజన మహిళ తీవ్ర గాయాల పాలయ్యారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు. మరోపక్క పోలీసులు భారీ సంఖ్యలో మందుపాతరలను, బూబీ ట్రాప్ లను గుర్తిస్తుండటంతో ఏజెన్సీల్లోని పల్లెల్లో కలకలం చెలరేగుతోంది.

- అక్షర దర్బార్, నిఘా విభాగం

ఎటాక్ !

- అడవిలో అడుగుకో మందుపాతర !
- పోలీసులే లక్ష్యంగా మావోయిస్టుల స్కెచ్
- భద్రతా బలగాలను మట్టుబెట్టేందుకు భారీ ప్లాన్
- ఛత్తీస్ గఢ్ - తెలంగాణ సరిహద్దుల్లో బూబీట్రాప్స్
- ఇటీవల బూబీట్రాప్స్ కు ఓ యువకుడు బలి
- తాజాగా మరో ఘటనలో మహిళకు తీవ్రగాయాలు
- భయాందోళనలో ఏజెన్సీ గ్రామాల ప్రజలు

02

బాలికలకు ఏది రక్షణ ?

- ఎస్టీ గర్ల్స్ హాస్టల్ కు లేని ప్రహరీ గోడ
- భయంతో కాలం వెల్లదీస్తున్న విద్యార్థినులు
- తూతూమంత్రంగా పనులు కానిచ్చి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్
- చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థి సంఘాలు

విద్యార్థినులకు రక్షణ కరువైంది. బాలికల బతుకు నిత్యం నరకంలా మారింది. ఏ దారిన ఏ ఉపద్రవం పొంచి ఉందో ఊహించని పరిస్థితి. పట్టపగలే అమ్మాయిలపై అమానుష ఘటనలు జరుగుతున్న ఈ కాలంలో.. వందలాది మంది నివాసం ఉంటూ చదువుకునే గిరిజన బాలికల గురుకులానికి కనీస సదుపాయాలు లేక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు కరువు కాగా.. వసతి గృహానికి చుట్టూ ప్రహరీగోడ లేక రాత్రుల్లో భయాందోళనకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పుడిప్పుడే విద్యార్థులు హాస్టల్ కు చేరుకుంటున్నారు.ఈ నెల 12న వసతి గృహం తెరుచుకోగా విద్యార్థులు హాస్టల్ కు చేరుకుంటున్నప్పటికీ కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారు. తక్షణమే వసతి గృహానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. - అక్షర దర్బార్/కేసముద్రం

04

గూడూరులో విషాదం

దేవేందర్ (ఫైల్)

పాపారావు (ఫైల్)

- జామాయిల్ లోడ్ లారీ బోల్తా
- ఇద్దరు మృతి
- మృతుల్లో గన్ మెన్ , టీచర్

04

మావోయిస్టు దంపతుల లొంగుబాటు

04



కార్పొరేటర్ అరెస్ట్ 04

బాలికపై లైంగికదాడి.. హత్య 03

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఎటాక్..!

అడవిలో అడుగుకో మందుపాతర

పోలీసులే లక్ష్యంగా మావోయిస్టుల స్కెచ్

- భద్రతా బలగాలను మట్టుబెట్టేందుకు భారీ ప్లాన్
- ఛత్తీస్ గఢ్ - తెలంగాణ సరిహద్దుల్లో బూబీట్రాప్స్..
- ఇటీవల బూబీట్రాప్స్ కు ఓ యువకుడు బలి
- తాజాగా మరో ఘటనలో మహిళకు తీవ్ర గాయాలు
- భయాందోళనలో ఏజెన్సీ గ్రామాల ప్రజలు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

ఓవైపు ప్రతీకారం కోసం మాటువేసి ఉన్న మావోయిస్టులు, మరోవైపు అణువణువూ అడవిని జల్లెడ పడుతున్న పోలీసులు... వెరసి తెలంగాణ, ఛత్తీస్ గడ్ సరిహద్దుల్లో ఇరువర్గాల వేట తీవ్రరూపం దాల్చుతోంది. పోలీసులు ఆధునాతన టెక్నాలజీతో ముందుకు పోతుంటే, మావోయిస్టులు ధీటుగా బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న ఘటనల ద్వారా తెలుస్తుంది. నక్సలైట్ల ఏరివేత పేరుతో అడవుల్లో బలగాల మోహరిస్తుంటే దానికి కౌంటర్‌గా పోలీసులే లక్ష్యంగా బూబీట్రాప్స్, మందుపాతరలతో మావోయిస్టులు మాటు వేస్తున్నారు. ఈ పరిణామాలతో తెలంగాణ సరిహద్దు ఏజెన్సీల పల్లెలు వణికిపోతున్నాయి. ఇటీవల వాజేడు మండలం కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు ఏసు అనే స్థానికుడు బలయ్యాడు. తాజాగా మరో ఘటనలో బూబీట్రాప్ పేలి గిరిజన మహిళ తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు. మరోపక్క పోలీసులు భారీ సంఖ్యలో మందుపాతరలను, బూబీ ట్రాప్‌లను గుర్తిస్తుండటంతో ఏజెన్సీల్లోని పల్లెల్లో కలకలం చెలరేగుతోంది.

సరికొత్త వ్యూహాలు..!

మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లలో వందల సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. గ్రేహౌండ్స్ బలగాలు రేయింబవళ్లు సరిహద్దులను జల్లెడ పడుతున్నాయి. భద్రాద్రి జిల్లా చర్ల అడవులతోపాటు.. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం (నూగూరు) మండలాలు, కర్రెగుట్ట, కొంగాల అడవులు సరిహద్దులుగా ఉన్నాయి. ఇరు రాష్ట్రాల మధ్య రోడ్డు మార్గాన్ని మినహాయిస్తే.. పోలీసులు, నక్సల్స్ స్థావరాలను చేరాలంటే.. దట్టమైన అరణ్యాలను దాటి వెళ్లాలి. ఈ మార్గాల్లో వచ్చే పోలీసులను మావోయిస్టులు టార్గెట్‌గా చేసుకున్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవిలో పెద్ద సంఖ్యలో మావోలు మందుపాతరలను అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు గుట్టలను ఎక్కి-దిగే చోట, కాలినడకన ప్రయాణించే మార్గాల్లో బూబీ ట్రాప్‌లను ఏర్పాటు చేశారు. కాలి అడుగు పడితే.. కొద్దిపాటి ఒత్తిడికే భారీ విస్ఫోటనం చెందేలా వందలు.. వేల సంఖ్యలో బాంబులను అమర్చినట్లు తెలుస్తోంది.

వరుస ఘటనలతో వణుకు..

వాజేడు మండలం కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు ఏసు అనే స్థానికుడు బలైన ఘటన మరవక ముందే తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబు గురువారం పేలగా గిరిజన మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన 100 మందికి పైగా గ్రామస్తులు డోలి సమీపంలోని అటవీ ప్రాంతంలోని బీదమల్లన్న దేవుడిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. చొక్కాల గ్రామానికి చెందిన దర్రాసునీత అనే మహిళ దేవుడిని దర్శించుకునేందుకు వస్తుండగా కర్రిగుట్ట సమీపంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబును తొక్కడంతో ఆ బాంబు పేలి మహిళ ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం భద్రాచలం ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. ఈక్రమంలోనే రెండు రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు బూబీట్రాప్‌ల గుర్తింపు కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. మావోయిస్టుల చర్యలను నిరసిస్తూ గ్రామాల్లో పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

అక్షర దర్బార్, హైదరాబాద్: పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణిలో పెండింగ్ దరఖాస్తులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ తహశీల్దార్లతో కలిసి వీసీలో పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నారు అని కమిషనర్ అడగగా కలెక్టర్ స్పందిస్తూ, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బీఎం. సంతోష్ తహశీల్దర్లతో మాట్లాడుతూ ఇప్పటికే సంబంధిత తహసీల్దారుల లాగిన్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేందుకు ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తారో తహసీల్దారులను అడిగి తెలుసుకున్నారు. డాటా కరెక్షన్స్, మ్యుటేషన్, సక్సేషన్ లాంటి దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. తహశీల్దార్ల కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవిన్యూ అధికారులు, సిబ్బంది సహకారంతో వారంలోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక ప్రకారంగా ముందుకెళ్లాలన్నారు. ప్రజావాణికి వచ్చిన రెవిన్యూ ఫిర్యాదుల్లో 157 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వారం రోజుల్లో ఆయా పెండింగ్ దరఖాస్తులను రోజు వారీగా ఎన్ని పరిష్కరించారో ప్రతిరోజు సాయంత్రం టెలికాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, ఏవో వీరభద్రప్ప, ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

- హైదరాబాద్ నార్సింగిలో విషాదం

అక్షర దర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అనురాధ ఆత్మహత్య చేసుకుంది. మై హోమ్ అవతార్ 14 వ ఫ్లోర్ నుండి కిందకు దూకి ఆమె బలవన్మరణానికి పాల్పడింది. నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మృతురాలు అనూరాధగా గుర్తించినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో అనురాధ పని చేస్తోంది. భర్త జనార్దన్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడని తెలిసింది. ఆమె ఆత్మహత్య ఎందుకు చేసుకుంది? ఆత్మహత్య చేసుకోవడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటి? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూముల్లో సెల్ టవర్ల నిర్మాణం ఆపాలి

అక్షర దర్బార్, మేడ్చల్ /కాప్రా /జవహర్ నగర్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాలనీలోని సర్వే నెంబర్ 691లో ఏర్పాటు చేస్తున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని జవహర్ నగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కాలనీవాసులు మాట్లాడుతూ.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిరుపేదలు చిన్న రేకుల ఇల్లు కట్టుకుంటేనే పర్మిషన్లు లేవంటూ కూల్చివేసే ప్రభుత్వ అధికారులు, సెల్ ఫోన్ టవర్లకు ఎలా అనుమతి ఇస్తారంటూ వారు ప్రశ్నించారు. అనంతరం లక్ష్మీనరసింహ కాలనీవాసులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కాప్రా తహసీల్దార్ సుచరుత, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి కాలనీ అధ్యక్షుడు కె కె చారి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వెంకన్న, కోశాధికారి నరేష్ , సభ్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

వరద ముప్పు నివారణకు
చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మోరంచవాగు పరిసరాల్లో పంటలు వరద ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జెన్కో సీఈ, సింగరేణి అధికారులతో కలిసి ఘణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసర పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది భారీ వర్షాల కారణంగా వరదలతో మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ ఏడాది అలాంటి ఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. మోరంచవాగులో వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ భవేష్ మిశ్రా

నివాళులర్పిస్తున్న రాణా ప్రతాప్ రెడ్డి

మృతుడి కుటుంబానికి
రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శ

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ గుండెపోటుతో మృతి చెందారు. కాగా, శుక్రవారం బీజేపీ నర్సంపేట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు ఏరుకొండ కర్ణాకర్, వెంకటాపురం గ్రామ బూత్ అధ్యక్షుడు బొమ్మగాని రమేష్, గొర్రె కృష్ణ, బత్తుల నాగరాజు, పెండ్యాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కన్నెరాజుకు అవార్డు అందజేస్తున్న మంత్రి పొన్నం

కన్నె రాజుకు హైయెస్ట్
బ్లడ్ డోనర్ అవార్డు

అక్షర దర్బార్, నర్సంపేట : హైయెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు శుక్రవారం అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి కన్నె రాజు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కన్నె రాజు మాట్లాడుతూ.. 19 ఏళ్లలో 34 సార్లు రక్తదానం చేశానని, రక్తదానంపై అవగాహన, తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద
విస్తృత తనిఖీలు

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లాలో మావోయిస్టుల దుశ్చర్య నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. వాంటెడ్ గా ఉన్న మావోయిస్టుల ఫొటోలతో కూడిన కరపత్రాలను చూపిస్తూ కనిపిస్తే తమకు సమాచారం అందివ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని నగదు పారితోషికం అందిస్తామని కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అవగాహన కల్పించారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నడికూడలో 'మన ఊరు- మన అంగన్ వాడీ'

అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్ శ్రీదేవి

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని స్థానిక అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం మన ఊరు– మన అంగన్ వాడీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ శ్రీదేవి హాజరై మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు చక్కని ఆటపాటలు, కథలు, తెలుగు, ఇంగ్లీష్ బోధన, మానసిక అభివృద్ధిని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ నారగాని అనిత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు చెల్లించిన
దొంతి అభిమాని

శ్రీశైలం మల్లన్నకు 101 కొబ్బరి కాయలు

అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి గెలవాలని మొక్కుకున్న అభిమాని

అక్షర దర్బార్, దుగ్గొండి : శ్రీశైల మల్లన్నకు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాడు ఓ అభిమాని. వివరాల్లోకి వెళ్తే.. దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన ఆశల అశోక్ గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి భారీ మెజార్టీతో గెలిస్తే శ్రీశైలం మల్లన్నకు 101 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నాడు. ఈ క్రమంలో ఆయన కోరిక నెరవేరడంతో శుక్రవారం అశోక్ కుటుంబ సమేతంగా శ్రీశైలం వెళ్లి కుటుంబ సభ్యలతో స్వామీ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. దీంతో ఆయన అభిమానాన్ని గమనించిన ప్రజలు అభినందిస్తున్నారు.

మొక్కులు చెల్లిస్తున్న అశోక్



రక్తదానం చేస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సాంబయ్య

రక్తదానం మహాదానం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపెల్లి రవీందర్ రావు

అక్షర దర్బార్, నర్సంపేట : రక్తదానం మహాదానమని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపెల్లి రవీందర్ రావు అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఏరియా హాస్పిటల్ లో సంఘమిత్ర యూత్ ఆర్గనైజషన్, యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య హాజరై రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు గోపాల్, విరిన్ మనోజ్ లాల్, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోస్తున్న ఎమ్మెల్యే

కార్యకర్త పాడె మోసిన
ఎమ్మెల్యే మురళి నాయక్

మృతుడి కుటుంబానికి పరామర్శ..

అండగా ఉంటామని భరోసా

అక్షర దర్బార్, కేసముద్రం : కాంగ్రెస్ పార్టీ నాయకుడు సబ్ స్టేషన్ తండ తాజా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. సబ్ స్టేషన్ తండాలో శుక్రవారం గుగులోతు వెంకన్న అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొని స్వయంగా పాడె మోశారు. పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని నిరూపించారు. గుగులోతు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెన్న భరత్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యుడు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, ఎంపీటీసీ బాలు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మాజీ సర్పంచ్ మదిగిరి సాంబయ్య, పోలెపాక నాగరాజు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ అయుబ్ ఖాన్, గొల్లపల్లి మహేందర్, మాలు, యాదగిరి, ముజ్జు షేక్, అరుణ్, రాకేష్, రాజేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు రివార్డు అందజేస్తున్న ఇంచార్జీ సీపీ అభిషేక్ మొహంతి

మావోయిస్టు దంపతుల లొంగుబాటు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ పోలీసు లు ఎదుట మావోయిస్టు దంపతులు లొంగిపోయారు. చైతే ఏరియా కమిటీ మెంబర్ తిక్క సుష్మిత, దూల ఏరియా కమిటీ మెంబర్ మడకం దూల లొంగిపో యిన వారిలో ఉన్నారు. వీరి వివరాలను కరీంనగర్, వరంగల్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి శుక్రవారం వెల్లడించారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి పుల్లూరి ప్రసాద రావు @ చంద్రన్న వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్ గా పనిచేశారని తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి గ్రామానికి చెందిన తిక్క సుష్మిత ఇంటర్ చదువుకుంది. తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు పార్టీ సానుభూతిపరుడిగా పనిచేశాడు. ఈ క్రమంలో సుష్మిత 2016లో ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీప్రాంతంలో బడే చొక్కారావు @ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరారు. అదేవిధంగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా పరియా గ్రామానికి చెందిన మడకం దూల 2015లో ఏరియా కమిటీ మెంబర్ జోగి ప్రోత్సాహంతో సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి 30న వివాహం చేసుకున్నారు. తరువాత వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టు సిద్ధాంతాలపై న మ్మకం కోల్పోయి, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకానికి ఆకర్షితులైన ఇద్దరు శుక్రవారం వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఒక్కొక్క రికి రూ.నాలుగు లక్షల నగదు రివార్డ్ ఉండగా ఆ మొత్తాన్ని బ్యాంకు డీడీ రూపంలో అందజేశారు.

విద్యార్థినులకు రక్షణ ఏదీ..?

- ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌కు లేని ప్రహరీ
- బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్న విద్యార్థినులు
- తూతూ మంత్రంగా పనిచేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్
- ప్రహరీ నిర్మించాలని విద్యార్థి సంఘాల డిమాండ్

అక్షర దర్బార్, కేసముద్రం : విద్యార్థినులకు రక్షణ కరువైంది. ఏ దారిన ఏ ముప్పు పొంచి ఉందో ఊహించని పరిస్థితి. పట్టపగలే అమ్మాయిలపై అమానుష ఘటనలు జరుగుతున్న ఈ కాలంలో.. వందలాది మంది నివాసం ఉంటూ చదువుకునే గిరిజన బాలికల గురుకులానికి కనీస సదుపాయాలు లేక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు కరువు కాగా.. వసతి గృహానికి చుట్టు ప్రహరీ లేక రాత్రుల్లో భయాందోళనకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పుడిప్పుడే విద్యార్థులు హాస్టల్‌కి చేరుకుంటున్నారు.ఈ నెల 12న వసతి గృహం తెరుచుకోగా.. విద్యార్థులు హాస్టల్‌కు చేరుకుంటున్నప్పటికీ.. కనీస సదు పాయాలు కల్పించడంలో విఫలమయ్యారు. వసతిగృహంలో నీటి సమస్య, పారిశుధ్య సమస్య తాండవిస్తోంది. ముఖ్యంగా ప్రహరీ లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విద్యను కొనసాగిస్తున్నారు. రాత్రి సమయంలో ఎమర్జెన్సీ కోసం బయటికి వచ్చినా.. ఎటు నుంచి ఏ ముప్పు పొంచి ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. హాస్టల్ నిర్మాణం జరుగుతున్నప్పుడే.. ప్రహరీ కూడా నిర్మించాల్సి ఉంటుంది. తూతూ మంత్రంగా కాంట్రాక్టర్ నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. బాలికల వసతి గృహానికి కనీస రక్షణ కల్పించలేని అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కార్యదర్శిగా సుధాకర్

సుధాకర్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన కోగిల సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఫౌండర్స్ జాతీయ అధ్యక్షుడు గుర్విందర్ మెహత ఆదేశాల మేరకు తెలంగాణ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అలీ సుధాకర్ కు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ షబ్బీర్ మాట్లాడుతూ సుధాకర్ 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నాడని కొనియాడారు. సుధాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన వర్దన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ అడప మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

జామాయిల్ లోడ్ లారీ బోల్తా

ఇద్దరు మృతి
మృతుల్లో గన్ మెన్ , ఉపాధ్యాయుడు

గన్ మెన్ పాపారావు,

టీచర్ దేవేందర్

అక్షర దర్బార్, గూడూరు: జామాయిల్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరులో జరిగింది. కర్రల లోడ్‌తో వెళ్తున్న లారీ.. బస్ స్టాప్ మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. బస్ స్టాప్ వద్ద బస్ కోసం వేచి ఉన్న ఇద్దరు ఈ ఘటనలో అక్కడికక్కడే మృతి చెందగా మరికొరికి గాయాలయ్యాయి. మృతుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవేందర్, గూడూరు సీఐ గన్ మెన్ పాపారావు ఉన్నారు. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగికదాడి.. హత్య

అక్షర దర్బార్, పెద్దపల్లి: ఆరేళ్ల బాలికపై లైంగిక దాడి చేసి ఆపై హత్యకు పాల్పడిన దారుణ ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి ఓ రైస్ మిల్లులో తల్లితో పాటు నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఉత్తరప్రదేశ్ కు చెందిన రైస్ మిల్ డ్రైవర్ బలరాం చిన్నారిని ఎత్తుకెళ్లి లైంగిక దాడి చేసి...హత్య చేశాడు. ఈ ఘోర ఘటనను పోలీసులు తీవ్రంగా తీసుకు న్నారు. సీసీటీవీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కార్పొరేటర్ అరెస్ట్

అక్షర దర్బార్, హైదరాబాద్: నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించిన కేసులో మీర్ పేట్ కార్పొరేటర్ నంద కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కరుణాకర్ అనే వ్యక్తి యొక్క ల్యాండ్ ను కబ్జా చేసి నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్స్ తో వేరే వాళ్ళకి కార్పొరేటర్ అమ్మే ప్రయత్నం చేశాడు. సరిగ్గా రిజిస్ట్రేషన్ సమయానికి రిజిస్ట్రే షన్ ఆఫీసులో ఈ ల్యాండ్ యొక్క వివరాలు బయటికి తీయడంతో నకిలీ డాక్యుమెంట్ బాగోతం బయట పడింది. దీనిపై కరుణాకర్ అనే ల్యాండ్ ఒరిజినల్ ఓనర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇది తెలుసుకున్న కార్పొరేటర్ నందకుమార్ తిరుపతి పారిపోగా పోలీసులు అక్కడికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందో పోలీసులు పూర్తి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.

ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు

అక్షర దర్బార్, అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఇటీవల మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు జీఏడీ, శాంతిభద్రతలు. పవన్ కల్యాణ్ కు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు. నారా లోకేష్ కు మానవ వనరులు, ఐటీ శాఖ. అచ్చెన్నాయుడు కు వ్యవసాయం, సహకార, మార్కెటింగ్. కొల్లు రవీంద్ర కు గనులు, ఎక్సైజ్ శాఖ. నాదెండ్ల మనోహర్ కు పౌర సరఫరాల శాఖ. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖను నారాయణకు కేటాయించారు. వంగలపూడి అనితకు హోంశాఖ, నిమ్మల రామానా యుడుకు జలవనరుల శాఖ, ఫరూక్ కు న్యాయ, మైనార్టీ శాఖ బాధ్యతలు అప్పగించారు. రాంనారాయణరెడ్డి కి దేవదాయశాఖ, పయ్యావుల కేశవ్ కు ఆర్థిక శాఖ, అనగాని సత్యప్రసాద్ కు రెవెన్యూ శాఖ, పార్థసారథికి హౌసింగ్, సమాచారశాఖ కేటాయించారు. బాల వీరాంజనేయ స్వామికి సాంఘిక సంక్షేమ శాఖ, గొట్టిపాటి రవికుమార్ కు విద్యుత్ శాఖ, కందుల దుర్గేష్ కు టూరిజం, సినిమాటోగ్రఫీ, సంధ్యారాణికి మహిళా, గిరిజన సంక్షేమ శాఖ, జనార్దన్‌రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, టీజీ భరత్ కి పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్, సవితకు బీసీ వెల్ఫేర్, చేనేత, వాసంశెట్టి సుభాష్ కు కార్మిక శాఖ, కొండపల్లి శ్రీనివాస్ కి మధ్య, చిన్నతరహా పరిశ్రమలు, రాంప్రసాద్‌రెడ్డి కి రవాణా, యువజన, క్రీడాశాఖ అప్పగించారు.